18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

## జిల్లాలో రోడ్ల అభివృద్ధికి
# ప్రత్యేక శ్రద్ధ

- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- మండలంలో పలు రోడ్ల పనులు ప్రారంభించిన స్పీకర్


రావులపల్లిలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): జిల్లాకు అధిక నిధులు కేటాయించి రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మర్పల్లి మండలంలో 3.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.మండల పరిధిలోని కల్కోడ గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.62 కోట్ల రూపాయల వ్యయంతో అదేవిధంగా రావులపల్లి గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.87 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు పునరుద్ధరణ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం రావులపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ సమేత పీతాంబరేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజా, కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని, గుడి చుట్టూ ప్రదక్షిణలు గావించి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. మిగతా 3లో

## కన్నుల పండువగా శ్రీ రామలింగేశ్వర స్వామి
# విమాన రథోత్సవము

కీసర,మేజర్ న్యూస్,(ఫిబ్రవరి 27): కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం నాడు కన్నుల పండువగా విమాన రథోత్సవము నిర్వహించారు. కీసరగుట్ట పురవీధుల్లో రథోత్సవం వైభవంగా సాగింది.గురువారం నాడు శ్రీ స్వామివారికి వేద పండితుల ఆధ్వర్యంలో పలు శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో మాఘ బహుళ చతుర్దశి సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభి షేకము, సామూహిక అభిషేకములు (కళ్యాణ మండపములో), రుద్రస్వాహకార హెూమము, ప్రదోష కాల పూజ, హారతి, మంత్రపుష్పము వంటి విశిష్ట సేవలు భక్తులను ఆకట్టుకున్నాయి.రథోత్సవాన్ని వీక్షించేందుకు నగర నలుమూల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మిగతా 3లో





## అన్ని దానాల కంటే
# అన్నదానం గొప్పది...
### -కుంచం పెంటయ్య సన్స్ ఆధ్వర్యంలో అన్నదానం..

చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మహాశివరాత్రి జాతర ఉత్స వాలను పురస్క రించు కుని గురువారం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో జాతరకు వచ్చే భక్తుల కోసం మిగతా 2లో



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

-అనుమతులు ఒకచోట డంపింగ్ ఒకచోట చేస్తే కేసులు నమోదు చేస్తాం -తాండూరు రూరల్ సీఐ నాగేష్
- ఖాంజాపూర్ వద్ద ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేసిన రూరల్ సీఐ


ట్రాక్టర్లను పరిశీలిస్తున్న సీఐ నాగేష్.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27):ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తాండూరు రూరల్ సీఐ నగేష్ హెచ్చరించారు. మిగతా 3లో

## అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ
# నిద్రావస్థలో అధికార యంత్రాంగం



- తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్య వైఖరి
- అధికారులకు ముడుపులు అందడంతో అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యమని స్థానికుల్లో పెద్ద ఎత్తున విమర్శలు

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 27) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. 2 లో

### అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ

# నిద్రావస్థలో అధికార యంత్రాంగం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 27) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. నిర్మాణదారులు అధికారుల కళ్లెదుటే అనుమతులకు విరుద్ధంగా భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులు మాత్రం తమకేమి పట్టని వైఖరిలో వ్యవహరించడం పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు తులిప్స్ గ్రాండ్ హొటల్ ప్రక్కన, 10వ వార్డు శోభ నగర్ కాలనీ సమీపంలో పోచమ్మ గుడి ఎదురుగా, హైటెన్షన్ లైన్ కింద అనుమతులకు విరుద్ధంగా పెద్ద ఎత్తున కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులకు ఇలాంటి అక్రమ నిర్మాణాలపై పలు ఫిర్యాదులు అందిన వారు మాత్రం భాధ్యత మరిచి వ్యవహరించడంతో ముడుపులు ముట్టినందునే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికుల్లో పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. చిన్నాచితక నిర్మాణాలపై జులుం చూపించే అధికారులు, ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు మండపడుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.

### అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకుంటాం

**- మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి**



మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు అందజేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటాము. అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. నిర్మాణాలు చేపట్టేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి.

# విద్యార్థులకు పుస్తకాలు, ఉపకార వేతనాలు పంపిణీ

### చేవెళ్ల ఎంపీ జన్మదిన సందర్భంగా కొండ మాధవరెడ్డి ఫౌండేషన్‌తో సహకారం

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 27):చేవెళ్ల నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు-1,2 పసునూరి బిక్షపతి చారి తులసి ముకేష్ ముదిరాజు ఆధ్వర్యంలో జిల్లెల్ల గూడా కమల నెహ్రూ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడి విద్యార్థులకు పలకలు పుస్తకాల సెట్స్ అందజేశారు. అనంతరం జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మీర్పేట్ కార్పొరేషన్-1 అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర్, భారతీయ జనతా పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి, గాజుల మధు, గోపినాథ్, కాశీరాం, జగన్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్, గన్నోజు చంద్రశేఖర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమాడ్గుల స్వయంభూ శివాలయంలో హుండీ లెక్కింపు



మాడ్గుల , మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): మాడ్గుల మండలం పెద్ద మాడ్గుల సమీపంలోని స్వయంభూ శివాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు వైభవంగా ముగిశాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, ఆలయకమిటి సభ్యుల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణోత్సవంతో పాటు గురువారం నిర్వహించిన కార్యక్రమాలకు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డిలతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయకమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, ఆలయకమిటి సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది...

**మొదటిపేజీ తరువాయి...** కుంచం పెంటయ్య సన్స్ కుంచం శివకుమార్, కుంచం శ్రావణ్‌కుమార్, కుంచం నరేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు ఏ దానం ఇచ్చిన సంతృప్తి పర్చలేమని, అన్నదానం చేస్తే మాత్రం సంతృప్తి పర్చువచ్చున్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, ఎండీ జహంగీర్, వెంకటేశంగుప్తా, పడాల ప్రభాకర్, జిల్లా నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు పెంటయ్యగౌడ్, మంగలి శ్రీనివాస్, వెంకటేష్, భక్తులు తదితరులు ఉన్నారు.

# నందీశ్వరాలయంలో అన్న దాన కార్యక్రమం

### మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్నదానం



యాచారం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): యాచారం మండలం పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని నందీశ్వర క్షేత్రంలో జాతర మహొత్సవ కార్యక్రమం పురస్కరించుకొని, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం తనే నిర్వహిస్తున్నట్లు, భక్తులకు అన్నప్రసాదాలు అందించడం తనకు తృప్తినిస్తుందని, భక్తుల ఆశీస్సులు ఎప్పుడు తనపై ఉంటాయని, భగవంతునికి, భక్తులకు సేవ చేసే భాగ్యం తనకు లభించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నప్రసాదాలు స్వీకరించిన భక్తుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో తమకు సహకరించిన మండల పార్టీ కాంగ్రెస్ నాయకులకు, నంది వనపర్తి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు జరగబోయే రథోత్సవం కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడెడ్ల వెంకట్ రెడ్డి, నంది వనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలమోని రామకృష్ణ, నంది వనపర్తి మాజీ ఉప సర్పంచ్ నెర్ర బాషా, కాంగ్రెస్ పార్టీ నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్ర శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలుగమల్ల ప్రశాంత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై అపోహాలు వీడాలి

### -జాతరలో 100మందికి హెచ్ఐవి పరీక్షలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 27) హెచ్ఐవిపై అపోహాలు వీడాలని ఐసీటీసీ కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, వైఆర్‌జీకే సూపర్‌వైజర్ బి.రాములు అన్నారు. చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి జాతర ఆవరణలో వైఆర్‌జీకే ఆధ్వర్యంలో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు అవగాహనతోనే హెచ్ఐవి నిర్మూలన చేయవచ్చున్నారు. హెచ్ఐవి సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 100 మందికిపైగా హెచ్ఐవి పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలో వైఆర్‌జీకేర్ లింక్ వర్కర్లు అనంతలక్ష్మి, అనిత, సునీత, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ



కల్కోడలో రోడ్ల పునరుద్దణకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్.



రావులపల్లిలో పార్వతీ సమేత పీతాంబరేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రోడ్లు గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు గుంతలమయమైనాయనీ వాహన చోదకులకు అనేక ఇబ్బందులకు గురవుతన్నట్లు మండలస్థాయి నాయకులు తమ దృష్టికి తెచ్చారనీ,తమ జిల్లా అభివృద్ధి విసయంలో వెనుకాడేదే లేదనీ అవసరమైతే ప్రత్యేక నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తాననీ ఆయన తెలిపారు. రాబోయే వేసవిలో గ్రామాలలో మంచి నీటి ఎద్దడి లేకుండా అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఏలాంటి ఇబ్బందులున్న తమ దృష్టికి తీసుకురావాలనీ ఆయన తెలిపారు.అనంతరం రావులపల్లి గ్రామంలో శ్రీపీతాంబరేశ్వరస్వామీ వారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, ఆలయకమిటి సభ్యులు స్పీకర్ ప్రసాద్‌కు మార్‌కు, ఆలయ అభివృద్ధి కి కృషిచేసిన యన్.అనంత్‌రెడ్డికి, సీనియర్‌నా యకులు జి. రాములుయాదవ్, కొండల్‌రెడ్డికి, యు.రవిందర్, ఎం.రామేశ్వర్, జి.మల్లేష్ యాదవ్,పార్టీ మండల అధ్యక్షుడు జి.సురేశ్‌యాదవ్ లకు అలయకమిటి తరుపున సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ శ్రవన్ ప్రకాష్, డిఇ శ్రీధర్ రెడ్డి, పంచాయత్ రాజ్ డీఇ జితేందర్,తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సనగారి కొండల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



కాగ్న వాగులో ఇసుక తరలిస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ.

**మొదటిపేజీ తరువాయి...** గురువారం తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామ శివారులోని కాగ్నావాగును ఆయన పరిశీలించారు.ఖాంజాపూర్ వాగు నుంచి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేశారు.ఇసుక పర్మిషన్, డ్రైవర్ల లైసెన్స్,ఇన్సరెన్స్ కాగితాలు పరిశీలించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ ....పర్మిషన్ ఉన్నచోటే ఇసుకను డంప్ చేయాలని డ్రైవర్లకు సూచించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా చేయాలన్నారు.డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు.పర్మిషన్ లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఇసుక ట్రాక్టర్ అనుమతులు తీసుకున్నప్పుడు ఏ డ్రైవర్ లైసెన్స్ పెడతారో అదే డ్రైవర్ డ్రైవింగ్ చేయాలని నిబంధనలు ఉండగా లైసెన్సు లేని డ్రైవర్ తో డ్రైవింగ్ చేయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఖాజాపూర్ నుండి తరలిస్తున్న ఇసుకను ప్రభుత్వ అనుమతులు ఉన్న పనులకు వాడకుండా ఇతరత్రా పనులకు వాడితే, వాటిని పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

### కన్నుల పండువగా శ్రీ రామలింగేశ్వర స్వామి

## విమాన రథోత్సవము



**మొదటిపేజీ తరువాయి...**
ఆర్టీసీ బస్సుల్లో, సొంత వాహనాల్లో వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, అనంతరం గుట్టపై గల శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి కీసరగుట్ట జాతరను ఆస్వాదించారు.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం, దేవస్థానం అధికారులు, పోలీస్ సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేపట్టారు.



## నిల్వ ఉంచిన మెటీరియల్స్ దొంగతనం....కేసు నమోదు చేసిన కీసర పోలీసులు

కీసర, మేజర్ న్యూస్,(ఫిబ్రవరి 27):లక్షల విలువైన కంపెనీ మెటీరియల్స్ నిల్వ చేసి ఉంచితే గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయినట్లు బాధితుడు కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు జరిగిన దొంగతనం సంబంధించి కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....నగరంలోని సఫీల్ గూడ కు చెందిన బెజ్జంకి చంద్రశేఖర్ చర్లపల్లిలో ఆదిత్య కరోసివ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నాడు. కాగా కీసర సమీపంలోని కేబిఆర్ సమీపంలో ఖాళీ స్థలంను కొంతభాగంను కిరాయికి తీసుకొని కంపెనీ మెటీరియల్స్ నిల్వ చేసుకుంటున్నాడు. అందులో భారీ హెచ్.డి.పి.ఈ స్పైరేల్ ట్యాంకర్స్ నిల్వ ఉంచగా అందులో కొన్ని ట్యాంకర్స్ గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఇది గమనించిన చర్లపలికి చెందిన కంపెనీ యజమాని కీసర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర క్రైమ్ పోలీసులు తెలిపారు.

## ఈత కొడుతూ ఓ వ్యక్తి మృతి

- కేసు నమోదు చేసిన కీసర పోలీసులు



కీసర,మేజర్ న్యూస్,(ఫిబ్రవరి 27):కీసర గుట్ట దిగువ భాగంలోని నూర్ మహ్మద్ చెరువులో ఓ వ్యక్తి ఈత కొడుతూ ఊపిరాడక మరణించిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నగరంలోని బోయిన్ పల్లి కి చెందిన ఆర్జి విరేశ్ (43) కీసరగుట్టకు జాతరకు కుటుంబ సభ్యులతో చేరుకున్నాడు. కాగా గురువారం మధ్యాహ్నం ఈతకు కీసరగుట్ట నూర్ మహ్మద్ చెరువులోకి దిగి ఈత కొడుతూ చెరువు మధ్యలోకి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతనికి ఊపిరి ఆగక అందులోనే మృతిచెందాడు. గమనించిన స్థానికులు కీసర పోలీసులకు సమాచారం అందించగా గజ ఈతగాల సహాయంతో మృతదేహంతో బయటకు తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం...

- పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27):నేడు కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) సర్వసభ్య సమావేశం పిఏసిఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పిఏసిఎస్ డైరెక్టర్లు, సభ్యులు, రైతులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చేపట్టనున్న కార్యక్రమాలను ఆమోదించడం జరుగుతుందని ఆయన తెలిపారు

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా...

- మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో చెంచు వెంకటేష్ అనే వ్యక్తి బెంగళూరు వలస వెళ్లి పని దగ్గర కడుపునొప్పి వచ్చి చనిపోవడం జరిగింది.చెంచు వెంకటేష్ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 25 వందలు వారి కుటుంబానికి అందించారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి ఆదుకుంటానని మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్ అన్నారు.

## లొంక బసవన్న ఆలయంలో పూజలు



కొడంగల్, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్): మహాశివరాత్రిని పురస్కరించుకొని కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి లొంక బసవన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, ఇందనూర్, పెద్దనందిగామ గ్రామాల మాజీ సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, గ్రామస్థులు వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, దాసరి వెంకటప్ప, సి.అశోక్, కె.అశోక్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పీహెచ్‌సి సెంటర్‌లను తనిఖీ చేసిన వైద్యాధికారులు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): భారత ప్రభుత్వ అధికారులు (కేరళ) బృందం డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్. రాజేష్ జె. నాయర్ పీహెచ్ సి దోమను, బొంపల్లి సబ్ సెంటర్‌ను సందర్శించారు. అందులో భాగంగా రికార్డులను, హాస్పిటల్ ఆవరణను, డెలివరీ రూమ్, ఫార్మసీ రూమ్, ల్యాబ్ రూమ్ లను తనిఖీ చేసి హర్షం చేశారు.ు ఈ కార్యక్రమంలో డివై.డి యం ఎచ్‌ఓలు డాక్టర్. జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, ఏంసిఎచ్ అధికారిణి డాక్టర్ పవిత్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్, గైనకాలజిస్ట్ డాక్టర్. బీబి జాన్, ఎన్‌సిడి అధికారిణి డాక్టర్ నిరోష, ఎన్‌సిడి కో ఆర్డినేటర్ రేణు కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారి మహేష్,పీహెచ్ సి డాక్టర్. రజిత, బొంపల్లి పల్లే దవాఖన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ అఖిల్ ఇంకా సిఏచ్‌ఓ విజయ లక్ష్మి,హెచ్ ఇఓ ప్రభులింగం, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం,ఇతర పీహెచ్ సి సిబ్బంది బొంపల్లి సబ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయంపై ఆసక్తి పెరగాలి




సమావేశంలో మాట్లాడుతున్న హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్

- కూరగాయల సాగును పెంపొందించాలి
- హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ రాజారెడ్డి
- ఎలికట్టలో శ్రీ ఫౌండేషన్ పారంభం




శ్రీఫౌండేషన్ ప్రారంబోత్సవంలో పాల్గొన్న పలువురు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): దేశవ్యాప్తంగా 60 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆదారపడిన వారే ఉన్నారని, విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో రాణించాలన్నా మూలం వ్యవసాయమేనని హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ రాజారెడ్డి అన్నారు. గురువారం ఫరూక్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో శ్రీనివాస్ రావ్ స్థాపించిన శ్రీఫౌండేషన్‌ను మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింలుతో కలసి ఆయన ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై యువతకు ఆసక్తి పెరిగే విదంగా ఎన్‌జివో ఆర్గనైజేషన్‌లు పని చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయంపై మారుతున్న పరిస్తితులకు అనుగుణంగా రైతులకు అవగాహన లేకపోవడంతో నష్టాలు చవిచూస్తున్నారని అన్నారు. అలాంటి సమస్య రాకుండా శ్రీఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంఘాలు ముందుకు రావాలని కోరారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, మార్కెట్ ధరలు , అవగాహన లేకుండా టెక్నాలజీ వాడటం ద్వారా రైతులు కొంతమేర నష్టపోవలసి వస్తుందన్నారు. సమాజ సేవలో ఎన్‌జివోలు స్వచ్ఛంద సంఘులుగా ఏర్పడి ముందుకు పోవడం సంతోషకరమైన విషయమన్నారు. మన రాష్ట్రం పరిస్థితి ఎలా ఉందంటే వర్షాభావం తక్కువ ఉన్న రాజస్థాన్ వంటి రాష్ట్రం నుండి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయం జరుగుతుందని, పన్నెండున్నర లక్షల ఎకరాలలో హార్టికల్చర్ సాగు పండిస్తున్నారని అన్నారు. రైతులకు ఆదునిక పద్ధతుల్లో కూరగాయల సాగు, పూలతోటల సాగుపై అవగాహన పెంచాలని కోరారు. శ్రీఫౌండేషన్ ఎంచుకున్న పదకొండు లక్ష్యాలు సమాజానికి ఎంతో అవసరమని వాటి సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

## అభివృద్ధికి గోవులు ప్రతీక : టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింలు




సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు

అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మాట్లాడుతూ అభివృద్ధి గోవుల పెంపకం ప్రతీక అని, గోసంరక్షణ సమాజ సంరక్షనలో బాగమేనని అన్నారు. సమాజం అన్ని రంగాల్లో బాగు పడాలంటే ముఖ్యంగా ఒకరికి ఒకరు పరస్పరం సహకారం అందించుకోవడంతో పాటుగా నిజాయితీగా ఉండటం చాల అవసరమని అన్నారు. రైతులు అన్నంపెట్టే భూములను అమ్ముకోవద్దని, ఇప్పటికే పేదల భూములు చాలా వరకు వ్యాపారుల చేతుల్లోకి వెల్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వ్యవసాయం చేసి భావితరాలకు అండగా ఉండాలన్నారు. వ్యవసాయం ఆవశ్యకతను శ్రీఫౌండేషన్ వంటి సంస్థలు యువతకు చాటి చెప్పాలన్నారు. విద్య, మహిళా సాదికారిత, ఆరోగ్యం, యువత ఉపాధి, బ్యాకింగ్ సేవలు, దివ్యాంగుల అభివృద్ధి, వంటి పలు అంశాలను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు అడుగు వేసిన శ్రీఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి కుమార్, కార్యదర్శి శ్రీనివాసులు , జాయింట్ సెక్రెటరీ విజయ్‌కుమార్, కోశాదికారి మహేశ్వరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వాణి రమ, అశోక్ బాబు, పలు శాఖలకు చెందిన రిటైర్ట్ ఉద్యోగులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వరుడికి వైభవంగా కుంభాభిషేకం

- అశేషభక్తు జనులు, ఆలయకమిటీ సభ్యులు, ప్రముఖుల పూజల మధ్య ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం
- ఉత్సవంలో భాగంగా 300 మంది భక్తులకు లక్కిడీప్ ద్వారా చీరలు పంపిణి చేసిన కాంగ్రెస్ నేత కేటీఆర్
- కృష్ణమాచారి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం
- ఉత్సవమూర్తులతో గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా స్వామివారి శోభాయాత్ర



స్వామివారి కుంభాభిషేకంలో ఆలయకమిటి సభ్యులు, నాయకులు



భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కృష్ణమాచారి దంపతులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, ఆలయ కమిటి సభ్యులు ఆకుతోట నర్సింహ్మగుప్త, సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శ్రీనివాస్‌గౌడ్, సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, కాస పర్వతాలు కురుమ, సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, కాటంగౌడ్, ఫంఢ్రప్రగఢ రవీందర్‌రావు, ఫంఢ్రప్రగఢ మోహన్‌రావు కుటుంబీకులతో పాటు పలువురు సభ్యులు, నాయకులు , భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయిబాబా శర్మ, వెంకట రమణ శర్మల వేదమంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవ అనంతరం యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మహిళాభక్తులకు లక్కిడీప్ ద్వారా చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయకమిటి సభ్యులు, భక్తులు స్వామివారికి కుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం స్థానిక నాయకులు కృష్ణమాచారి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయకమిటి ఆధ్వర్యంలో రాత్రి స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి మహిళల బతుకమ్మలు, యువకుల నృత్యాలు, భక్తుల కోలాహలం మధ్య గ్రామంలోని ప్రధాన వీధులగుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ శివగంగా ఆలయంలో వీరేందర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 27): మండం కేంద్రంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరా స్వామి ఆలయంలో గురువారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ అల్లే కుమార్, నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, కూన యాదయ్య, పోతర్ల సుదర్శన్ యాదవ్,టి యాధిష్, మునగాపాటి నవీన్, ఆనందం, శ్రీకాంత్, కుమార్, బాల్‌రాజ్ ,దేశ్యనాయక్, శ్రావణ్ , కమిటీ సభ్యులు పోతర్ల తిరుపతయ్య యాదవ్,ఎం రాకేష్, శంకర్, నరేష్, సాయిలు, శ్రీశైలం, సువర్ణ, కార్యనిర్వాహణాధికారి మురళీ కృష్ణ విరేశం పంతులు,మునవత్ దేవేందర్ నాయక్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆలయకమిటి సభ్యుల అభినందనలు



మాడ్గుల , మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో గురువారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పి.కె. మల్లేపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి శివకుమార్ ప్రజాపతి, లావణ్య దంపతులు స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవలే వివాహ అనంతరం ఆలయానికి విచ్చేసిన నూతన వధూవరులను కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామా ఆలయకమిటి సభ్యులు ఆకుతోట నర్సింహ్మగుప్త, సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శ్రీనివాస్‌గౌడ్, కల్లు తిరుపతిరెడ్డి, ఏ.పి జంగయ్యలతో పాటు తెలంగాణ కుమ్మరసంఘం రాష్ట్ర నాయకులు సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి, స్వప్న దంపతులు, సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, సరిత దంపతులు, సిరుసవాడ జూనియర్ పద్మమ్మ ( ధన్విత)లు శాలువాలతో సత్కరించి అమ్మవారి చీరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని రామేశ్వరం ఉత్తర రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో వాసవి వనితా క్లబ్ సభ్యులు రెండు రోజుల పాటు అన్నదానంతో పలు సేవా కార్యక్రమాలు కొనసాగించారు. బుధ, గురు వారాల్లో వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు కల్వ మాణిక్యం, పుష్పాంజలి ఆద్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఉపవాస దీక్ష విరమించే క్రమంలో పండ్లు, ప్రసాదాలు అందించారు. అంతేకాకుండా తాగునీటికి ఇబ్బంది కలగకుండా భక్తులకు నీటి సౌకర్యం కల్పించారు. సుమారుగా 3 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ జోన్ చైర్మెన్ గుడిపల్లి వెంకటరమణ, రీజియన్ చైర్‌పర్సన్ లక్ష్మినారాయణ, క్లబ్ కార్యదర్శులు నవీన్ కుమార్,స్రవంతి, కోశాధికారులు సురేష్ కుమార్, స్వప్న, క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు దొంతు పాండురంగయ్య, రీజియన్ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబురామేశ్వరం దగ్గర అన్నదానం...

- అన్ని దానాల కంటే అన్న దానం గోప్పది
- తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి



పెద్దేముల్ మండల అంబురామేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 27)ః అన్ని దానాల కంటే అన్నదానం గోప్పదని డీసీసీబీ మాజీ చైర్మన్, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నారు. మహశివ రాత్రి సర్వదినం సందర్భంగా పెద్దేముల్ మండల తట్టెపల్లి అంబురా మేశ్వర దేవాలయం వద్ద గురువారం కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా యువనాయకుడు మైపాల్‌రెడ్డి, పెద్దేముల్ రైతు సేవా సహకా ర సంఘం డైరక్టర్ కోహీర్ రవిశంకర్, పెద్దేముల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు డీపై. నర్సిములు, పెద్దేముల్ ఎంపీటీసీ సభ్యుడు సార విద్యాసాగర్, పెద్దేముల్ గ్రామానికి చెందిన పూరుగూర్తి ముకుందురెడ్డి సమక్ష్యంలో భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటల నుండి సాయం త్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబురా మేశ్వర ఆలయ కమిటి చైర్మన్ వెంకటశం, తట్టెపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములు, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరక్టర్ ఆంజిలప్ప, రాజమౌళి, మాజీ ఉప సర్పంచ్ బోయిని కిష్టప్పతో పాటు తదితరులు భక్తులు, అన్నధాతలకు సర్వేశమం, శివ పురోహితులచే అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ ప్రతి ఏటా మహశివ రాత్రి సర్వదిన సందర్భంగా మహశివ రాత్రి సర్వదినం సందర్భంగా



భక్తులకు అన్నధాన చేస్తున్న నాయకులు లక్ష్మారెడ్డి, జితేందర్‌రెడ్డి, నర్సిములు, రవిశంకర్, విద్యాసాగర్.

ఉపవాసదీక్షతో ఉన్న భక్తులతో పాటు దేవాలయంకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు.పెద్దేముల్ మండలంతో పాటు తాండూరు, బంట్వారం, కోటపల్లి మండలాలతో పాటు కర్ణాటక రాష్ట్ర కుంచారం, షాదీపూర్ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని తట్టెపల్లి గ్రామ ప్రజలు తెలియచేశారు.

మహశివ రాత్రి సందర్భంగా మెదటి సారి అన్నదాన కార్యక్రమం చేయడంతో భక్తులకు పూర్తి సమాచారం లేదని, వచ్చె ఏడాది నుండి అన్ని వసతులతో అన్నధాన కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు.ఇందుకు మండల నాయకులు, భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, జగదీష్, షాపురం శివన్న, సాకలి మల్లప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.



భక్తులకు సన్మానం చేస్తున్న ఆలయ కమిటి సభ్యులు.

# రేపటి నుంచి శ్రీ అభయాంజనేయస్వామి జాతర ఉత్సవాలు



**కొడంగల్, ఫిబ్రవరి 27 (మేజర్‌న్యూస్):** కొడంగల్ మండలంలోని సంగాయి పల్లి గ్రామ శివారులో స్వయం భూగా వెలిసిన శ్రీ అభయాంజనేయస్వామి జాతర ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజుల పాటు కొనసాగే ఉత్సవాల్లో పురోహితు లు కిట్టుస్వామి, రఘుస్వామిల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, సింధూర లేపనం, పుష్పార్చన అలంకరణ, నైవేధ్యం, మంగళ హారతి, తీర్ధ ప్రసాద వితరణ, స్వామివారి పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

సాయంత్రం శ్రీ పొద్దుటూరి ఎల్లారెడ్డి ధార్మిక ప్రవచనాలు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి శిష్య బృందంతో హనుమాన్ చాలిసా, విష్ణు సహస్ర పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 2న సాయంత్రం పెరుగు బసంతం, రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# క్రీడలతో శారీరక దారుడ్యం, మానసిక ఉల్లాసం

- సీఐ శ్రీనాథ్
- గ్రామ యువకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : క్యాతం మధు కృష్ణ



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః క్రీడలతో శారీరిక దారుణ్యం, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శామీర్ పేట శ్రీనాథ్ అన్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ క్యాతం కృష్ణమూర్తి జ్ఞాపకార్ధం వారి కుమారుడు యువ నాయకుడు మధు కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం శివరాత్రి పర్వదినాన్ని పునర్కరించుకొని వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాతం మధు కృష్ణ మాట్లాడుతూ... చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, క్రీడాకారులు ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. లక్ష్మాపూర్ గ్రామ యువకులకు ఎల్లప్పుడూ నేను అండగా ఉంటానని తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో మొత్తం 14 టీములు పాల్గొనగా, మొదటి బహుమతి లక్ష్మాపూర్ శివ లీల యూత్, ద్వితీయ బహుమతి లక్ష్మాపూర్ తాండ యూత్ గెలుచుకున్న విజేతలకు యువ నాయకులు క్యాతం మధు కృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరశురాం నాయక్, తాజా మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, తాజా మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికల గోపి ముదిరాజ్, తాజా మాజీ వార్డ్ మెంబర్ బాలేష్ గౌడ్, నాయకులు సాయి శ్రీనివాస్ చారి,చాడ షావుకారి, మాడమైన సత్యనారాయణ, తత్తరి నాగేష్, కమ్మరి అశోక్,మాజీ వార్డ్ సభ్యులు రాజారాం శంకర్ గౌడ్ ,బండి రవి,కర్ణాకర్, సంతోష్ గౌడ్ ఎల్లం, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం

- పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి



గజ్జలు బహకరిస్తున్న ఆర్మీ జవానులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆర్మీ సైనికులు పాల్గొనడం అభినందనీయమని పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన ఆర్మీ సైనికులు అందరూ కలిసి పాండురంగ భజన మండలికి 40 జతల గజ్జలు బహూకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్మీ సైనికులు మాట్లాడుతూ... అంతరించి పోతున్న భజనలను తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి తమ వంతు సహాయం చేయడం జరిగిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- ఎంపీడీవో రామకృష్ణ నాయక్



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ నాయక్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాంగిర్ తదితరులు ఉన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్‌బీ.గుల్షన్

కొడంగల్, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్): ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్చి 1న ఉదయం 11 గంటలకు కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో షేక్ రుమాన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ అజహర్, ఎండీ.షానవాజ్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

# నర్సప్పగూడ వెంకటగిరి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

- భక్తుల సౌకర్యార్థం స్థానిక నాయకుల ఆర్థిక సహకారంతో వివిధ అభివృద్ధి పనులు
- ఆలయఅభివృద్ధికి తోడ్పాటునందించిన నాయకులకు బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అభినందనలు







నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): సమాజంలో శాంతిని నెలకొల్పే భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని నందిగామ మండలం నర్సప్పగూడకు చెందిన పలువురు నాయకులు కోరారు. తమ గ్రామంలోని వెంకటగిరి కొండపై న్న ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామసమీపంలోని వెంకటగిరి కొండ శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన పలువురు నాయకులు సొంత నిధులు వెచ్చించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు వాహనాల పార్కింగ్‌కు అవసరమైన స్థలాన్ని స్థానిక నాయకులు నీరటి రవీందర్ సొంత నిధులతో మొర్రం పోయించి చదునుచేయించగా సూర్యదిన పత్రిక పాత్రికేయులు కావలి ప్రభాకర్ సొంత నిధులు వెచ్చించి వెంకటగిరి కొండపై శివుని నామాలు, వివిధ రకాల పెయింటింగ్ పనులకు చేయించారు. అదేవిధంగా మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం బంటారం లక్ష్మయ్య పూజ సామాను ఇచ్చి అభిషేకం చేయించగా, కొండపై నీరటి చందన్ సొంత నిధులతో సౌండ్ సిస్టమ్‌ను అమర్పింపజేశారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం కాట్న శ్రీనివాస్ టెంటు సామాను ఏర్పాటుచేయించగా గురువారం కాట్న సురేందర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న నాయకులు, పాత్రికేయులను ఆలయ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తోడ్పాటునిచ్చిన మండల పాత్రికేయులు కావలి ప్రభాకర్‌యాదవ్, నర్సప్పగూడ నాయకులను పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాట్న సురేందర్, బంటారం లక్ష్మయ్య, కావలి ప్రభాకర్, జంగిలి కుమార్, కాట్న శేఖర్, నీరటి రవీందర్, కావలి మల్లేష్ , జంగిలి మల్లేష్ , నీరటి సురేందర్ , రాజేందర్ , కొంగర భూపాల్, మంగలి మల్లేష్, కొంగర యాదగిరి, జంగిలి శేఖర్ నీరటి మహేందర్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## ప్రజలు అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి : బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27 ): నందివర్తిపర్తి గ్రామంలోని పురాతన ఆలయమైన సిద్దేశ్వర క్షేత్రంలో శివరాత్రి పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు సిద్దేశ్వరాలయాన్ని అన్ని ఏర్పాట్లతో శోభాయమానంగా అలంకరించి, జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర ఆలయంలో గురువారం రోజు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని పూర్ణాహుతి హెూమం నిర్వహించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ప్రజలందరూ మెలగాలని, శివపార్వతులను కోరుకుంటే కోరిన కోరికలు తీరుతాయని, నంది వనపర్తి పురాతన ప్రసిద్ధిగాంచిన సిద్దేశ్వర ఆలయం కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పేరుగాంచిందని అన్నారు. అనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, నంది వనపర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క యువకుడు సమాజం పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి : మాజీ సర్పంచ్ నవీన్




మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 27) ప్రతి ఒక్క యువకుడు సమాజం పట్ల సేవా భావాన్ని కలిగి ఉన్నప్పుడే గ్రామంలో అభివృద్ధి తో పాటు దేశ అభివృద్ధి జరుగుతుందని యువత తమలోని ప్రతిభను వెలికి తీసినప్పుడే వారి విలువ సమాజానికి తెలుస్తుందని మేడిపల్లి మాజీ సర్పంచ్ నవీన్ అన్నారు మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని గ్రామంలోని యువకులను ప్రోత్సహిస్తూ మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు 10 జట్లు పాల్గొనగా అందులో మొదటి విజేతగా కే వినయ్ టీం రెండో విజేతగా జి మహేష్ టీం నిల్చాయి గెలుపొందిన రెండు టీం లకు మాజీ సర్పంచ్ చేతుల మీదుగా మెమొంటోలు బహుకరించి వారిని అభినందించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామంలోని యువత విచ్చలవిడిగా తిరుగుతూ మద్యానికి బానిసలు కాకుండా తమలోని ప్రతిభను కనిపరిచేందుకు ఆటల పట్ల ఆసక్తి చూపించాలని అన్నారు తమలోని ప్రతిభను చూపించినప్పుడే మీ కుటుంబంలోనూ గ్రామంలోనూ వారి విలువ తెలుస్తుందని స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఎదిగే అవకాశాలు ఉంటాయని యువ యువకులను ఉద్దేశించి వారు అన్నారు కార్యక్రమంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులుగా బి అంజి కే రాజు కే శ్రీకాంత్ వ్యవహరించారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27 ) ఎస్ఎల్ బీసీ సొరంగంలో టన్నెల్ నిర్మాణ సమయంలో సొరంగ మార్గంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలను పరామర్శించ డానికి వెళుతున్న రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కు గురువారం ఆమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున సంఘటన వివరాలు తెలుసుకుని అక్కడ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్న బృందాలకు పలు సూచనలు సలహాలు అందించేందుకు పార్టీ ప్రతినిధిగా ఆయన వెళుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలు ప్రత్యక్షంగా పరిశీలించేందుకు వెళ్తున్నట్లు మాజీమంత్రి చెప్పారు. స్వాగతం పలికిన వారిలో నాయకులు సయ్యద్ ఖలీల్, మాజీ ఎంపిటిసి కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

– టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27) నిరుద్యోగ మహిళల కోసం మార్చి రెండవ తేదీన ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఆమనగల్లు ప్రాంత మహిళల కోసం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. గురువారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తుక్కుగుడా లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో ఎంపికైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాక ఉచిత బస్సు సౌకర్యం, భోజన వసతి, ఇన్సూరెన్స్, పిఎఫ్ సౌకర్యాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలకు 18 నుండి 33 సంవత్సరాల వయస్సు వారు, పదవ తరగతి పాస్ ఫెయిల్ ఆపై చదువులు చదివిన వారు అర్హులని ఆయన చెప్పారు. ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గం లో వంద మందికి పైగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామాల మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలి : కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 27) : ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించని వారు త్వరగా చెల్లించాలని, లేనియెడల జరిమానాలు తప్పవన్నారు. వ్యాపారస్తులు వ్యాపార లైసెన్సులను పునరుద్ధరించుకోవాలని, 2025-26 ఆర్థిక సంవత్సరం వ్యాపార లైసెన్సులను మార్చి 31వ తేదీ లోపు చెల్లించాలని కోరారు. సకాలంలో ఇంటి పన్నులు, వ్యాపార లైసెన్సులను రెన్యువల్ చేసుకోవడంతో మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ బిక్షపతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరూ ఆధ్యాత్మిక చింతన ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

● శివనామస్మరణతో మార్మోగిన జుంటుపల్లి శ్రీరామ లింగేశ్వర స్వామి క్షేత్రంలో అన్నదాన వితరణ ● రెండవ రోజు మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



భక్తుని సన్మానిస్తున్న డాక్టర్ రవీందర్ రావు

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః మహాశివరాత్రి పురస్కరించుకొని మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామ చివరులో పురాతన ప్రసిధిగాంచిన రామస్వామి శ్రీరామలింగేశ్వర దేవాలయం అహ్లాదకరమైన పచ్చని పకృతి పంట పొలాలు ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో మహాశివరాత్రి.. పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన శివరాత్రి ఉపవాసనంతో సకల పాపాలు హరించుకుపోయిన శివసాన్నిధ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. శివరాత్రి ఉపవాసం ఉండదలిచిన వారు కఠిన ఆహార నియమాలు పాటించాలని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.శివనామస్మరణతో మార్మోగింది అనంతరం దేవాలయంలో దుద్యాల మండలం సంగయిపల్లి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,రవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి దంపతులు మహాశివరాత్రి పురస్కరించుకొని రెండు రోజులు అన్నదానం నిర్వహించారు,ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. శివాలయంలో, అభిషేకం, మహారుద్రాభిషేకం,హోమం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు, అనంతరం ఆలయ పంతులు రాజు వేదమంత్రోచ్చారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అనంతరం బోయపల్లి బాలయ్య గౌడ్ హైదరాబాద్ జుంటుపల్లి వాసులు ఫలాహార ఉపవాసం ఈ దీక్ష చేపట్టిన వారికి పండ్లు,డ్రై ఫ్రూట్స్ తినే వెసులుబాటు భక్తులకు కల్పించారు, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.డాక్టర్ రవీందర్ రావు, మాజీ చేర్మెన్ పార్థసారథి రావు,హన్మంత్ రావు,అక్కంపల్లి భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



భజన భక్తుల ఆధ్వర్యంలో అన్నదాతను సన్మానించారు

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

● ఉపవాసాల దీక్షలతో ఆలయాన్ని సందర్శించిన భక్తులు ● అలియాబాద్ గ్రామంలో అన్నదాన నిర్వహించిన మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని శామీర్ పేట,మూడు చింతలపల్లి మండలాలతోపాటు తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో, వార్డులోని శివాలయాలు భక్తులతో కిటికీలు ఆడాయి. పలు గ్రామాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు శివపార్వతి కళ్యాణాలను అంగరంగ వైభవంగా జరిపించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు గురువారం ఉదయం ఆలయాలను సందర్శించి తమ ఉపవాసాలను వదిలిపెట్టారు. అలియాబాద్ శివాలయంలో మాజీ సర్పంచ్ కంఠం కృష్ణ రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. అలాగే లక్ష్మాపూర్ గ్రామంలో మాజీ వార్డ్ సభ్యులు సింగం పవన్ కుమార్, గుండెబోయిన ప్రకాష్, క్యాతం వెంకటేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే లక్ష్మాపూర్ గ్రామంలోని శ్రీ మరకత ఆలయంలో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



అలియాబాద్ గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి...

● పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ఃప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శివారులో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొందరు అధికారులు శివరాత్రి ఒక్కపొద్దు విడిచే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... భక్తుల సౌకర్యార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అన్నదానం నిర్వహించిన వారిలో హరీశ్వర్ రెడ్డి, లాల్య నాయక్, రాఘవేందర్ గౌడ్, రాజశేఖర్, ఉదయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## గురుకుల పాఠశాలను సందర్శించిన సీఐ, ఎస్ఐ

కొడంగల్, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్): విద్యార్థులకు ప్రభుత్వ నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ పట్టణ శివారులోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలను ఎస్ఐ జీవి.సత్యనారాయణతో కలిసి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, స్టోర్ రూంలో వంట సామాగ్రి బియ్యం, కూరగాయలు తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం నాణ్యత, బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.



# మృత్యువుతో పోరాడి ఓడిన ఇంటర్ విద్యార్థిని భవాని

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): భవాని (విద్యార్థిని) అశ్విని కళాశాల బషీరాబాద్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. నాన్న చిన్నప్పుడే చనిపోగా అమ్మ గత సంవత్సరమే అనారోగ్యంతో మృతి చెందింది. అన్నయ్య ప్రవీణ్‌తో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తుంది. అమ్మ చనిపోయిన కొద్ది రోజులకే భవాని అనారోగ్యానికి గురైంది. అప్పటినుండి ఎన్నోసార్లు చావు అంచెలు దాక వెళ్లి చావుతో పోరాటం చేసి చివరికి తన ప్రాణాలువదులుకుంది భవాని.



భవాని ఫైల్ ఫోటో.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత...

● కాంగ్రెస్ పరిగి బ్లాక్‌టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్



ఆర్థిక సహాయం అందిస్తున్న భరత్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ఃనిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పరిగి బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె.భరత్ కుమార్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మ సముద్రం గ్రామానికి చెందిన పుర్ర బాలమ్మ అకాలమరణం చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గజ్జి రాములు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మాహ్మదాబాద్ సత్యం, పుర్ర చెన్నయ్య, పుర్ర ఆశయ్య, పానగారి లక్మయ్య, పుర్ర నర్సిములు, గజ్జి పెంటయ్య, పుర్ర బాబు, పుర్ర శాంతయ్య, గజ్జి పాపయ్య, గజ్జి భాస్కర్, పానగారి లక్మయ్య, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః చౌడాపూర్ మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ వీరాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ కింద విడుదలైన సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ మాట్లాడుతూ పల్లెల్లో ప్రతి కాలనీని అభివృద్ధి చెందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యం,ఉపాధ్యక్షులు రాములు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,మాజీ సర్పంచ్ అనంతరెడ్డి,దామోదర్ రెడ్డి, భూపతిరెడ్డి,సంపత్ రెడ్డి,శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27)ః తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేట శ్రీ వీర భద్ర స్వామి ఆలయంలో శామీర్ పేట శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీగా సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# వికలాంగులకు శుభవార్త...

● ఉచితంగా ఉపయోగ పరికాల పంపిణీ ● మార్చి 3నుంచి అర్హుల ఎంపికకు ప్రత్యేక శిబిరం ● జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 27) : వికారాబాద్ జిల్లాలోని వికలాంగులకు ఉచితంగా ఉపయోగ పరికరాలను అందించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా మార్చి 03 నుండి నుండి మార్చి 05 వరకు 3 రోజుల పాటు దివ్యాంగుల అంచనా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వ ఎడిఐపి పథకం కింద గుర్తించబడిన మరియు అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయాలు, ఉపకరణాలను అందించడం కోసం వికారాబాద్ జిల్లాలో భారత ప్రభుత్వ ఎడిఐపి పథకం కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్స్ , హ్యాండ్ ప్రొపెల్డ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను సూచించడానికి 03 రోజుల శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం వికారాబాద్ ధర్మ విద్యాలయం శిబిరానికి ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. కావున పై పేర్కొన్న తేదీలలో ఆసక్తి గల దివ్యాంగులు శిబిరాలకు హాజరు కావాలన్నారు.

★ అర్హతలు ఇవే..

వైకల్య ధృవీకరణ పత్రం అన్ని సహాయాలు, ఉపకరణాలకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి కలిగి ఉండాలని, సంబంధిత దివ్యాంగ కాబోయే లబ్ధిదారుడు లేదా వారి సంరక్షకుల అన్ని వనరుల నుండి నెలవారీ ఆదాయం 22,500 రూపాయలు లేదా అంతకంటే తక్కువ ఉన్నట్లు చూపించే ఆదాయ రుజువు కాపీ కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం అధికారి, ఎమ్మెల్యే, ఎంపీ ధ్రువీకరణ లేదా బిపిఎల్ రేషన్ కార్డ్ లేదా దివ్యాంగ పెన్షన్ రుజువు ద్వారా జారీ చేయబడి ఉండాలని తెలిపారు. దివ్యాంగ జన ఆధార్ కార్డు కాపీ. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కలిగి ఉండాలని ఆమె తెలిపారు. పూర్తి సమాచారం నిమిత్తం 8179432874 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా అసిస్టెంట్ కలెక్టర్ సూచించారు. ఇది సదరం క్యాంపు కాదని, ఇక్కడ ఎటువంటి సర్టిఫికెట్స్ ఇవ్వబడవు. సర్టిఫికెట్స్ ఉన్నవారికి ఉచితంగా సహాయాలు, అందించడానికి రిజిస్ట్రేషన్ చేసే క్యాంపుగా గుర్తించాలని ఆమె ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి.

# ఘనంగా శివ పార్వతుల కళ్యాణం..

## దర్శించుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్....



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 27): వికారాబాద్ మండలం పులుసు మామిడి గ్రామంలో జరిగిన శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణం కన్నుల పండువ గా నిర్వహించారు. ఈ ఉహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్పీకర్ ను ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఎన్.కిషన్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిలాపాటి రాజశేఖర్ రెడ్డి,నాయకులు రమేష్ కుమార్,వి.సత్యనారాయణ,కృష్ణా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శివానుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

● కొల్కులపల్లి మాజీ ప్రజాప్రతినిధులు భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు

మాద్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): మాద్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని రామ లింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయకమిటీ, ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిపించిన ఈ కార్యక్రమంలో కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులైన భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు మాట్లాడుతూ శివానుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పరుల మేలును కాంక్షించి పనిచేసేవారికి ఎల్లప్పుడు దైవానుగ్రహం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఉత్సవాలలో భాగంగా గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కొల్కులపల్లి మాజీ ప్రజాప్రతినిధులైన భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవకమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



శివపార్వతుల కళ్యాణోత్సవంలో కొల్కులపల్లి మాజీ ప్రజాప్రతినిధులు భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు

# టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న బిజెపి బిఎంసి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి



అడ్వైజరీ కమిటీలో బిఎంసి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 27): నగరంలోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు రాజేందర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ మెంబర్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి బిఎస్ ఎన్ఎల్ గొప్ప సంస్థగా ఎదగడానికి కావలసిన ప్రణాళికలో భాగంగా తన సూచనలను కమిటీ ముందు ఉంచారు. బిఎస్ఎన్ఎల్ టవర్స్ ను ప్రభుత్వ భవనాలపై ఇన్స్టాలేషన్ చేసినట్లయితే సిగ్నల్స్ ఇష్యూ లేకుండా ప్రజలకు బిఎస్ ఎన్ఎల్ నుంచి మంచి నెట్వర్క్ అందించిన సంస్థగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రజలు కూడ బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ని ఆదరిస్తారని అన్నారు. తద్వారా బిఎస్ఎన్ఎల్ సంస్థ లాభాల బాట పడుతుందని అన్నారు. అందుకుగాను కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈటెల రాజేందర్ స్పందించి వెంటనే ప్రభుత్వ భవనాలు వివరాలు సేకరించి అనుకూలమైన భవనాలపై టవర్ల ఇన్స్టాలేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రామకృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.

# నీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు...

● రాంనగర్ గ్రామంలో ఖాళీ బిందెలతో నిరసన
● 3నెలలుగా నీటి సరఫరా లేకపోవడంపై ఆగ్రహం



ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27):కుల్కచర్ల మండల పరిధిలోని రాంనగర్ గ్రామంలో మూడు నెలల నుండి నీటి సరఫరా సరిగా లేకపోవడంపై ఆగ్రహించిన గ్రామస్తులు గురువారం ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... వేసవికాలం సమీపించడంతో ఇప్పటికే నీటి కొరత ఉంటే మరి కొన్ని రోజుల్లో మరింత క్లిష్ట పరిస్థితికి చేరుకుం టుందన్నారు. తాగునీరు సరఫరా కావడం లేదని, విషయాన్ని ఎంపీడీవో, గ్రామ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని చెప్పారు. నీళ్లు లేకుండా ఎలా బతకాలని మహిళలు, యువకులు ప్రశ్నించారు. తాగునీరు లేక అల్లాడి పోతున్నా మని, ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆందోళన చేయాల్సి వచ్చిందని వాపో యారు. ఇప్పటికైనా తక్షణమే సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని చెప్పా రు. లేనియెడల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



గ్రామ పంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ .

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): అక్రమంగా ఇసుకను తరలించే క్రమంలో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వాగులో ఇసుకను లోడ్ చేస్తున్న ట్రాక్టర్ ను అదుపులోనికి తీసుకుని ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసిన సంఘటన కేశంపేట మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని నిడదవెల్లి గ్రామ శివారులోని వాగు నుండి బుధవారం అర్ధరాత్రి కొందరు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే వాగులో ఉన్న కమ్మరి నర్సింహ్మాచారి కి చెందిన ట్రాక్టర్ లో ఇసుకను నింపుతున్న వ్యక్తులు పోలీసులను చూసి పారిపోగా, నగం లోడు ఇసుకతో ఉన్న ట్రాక్టర్ ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి ట్రాక్టర్ యజమానిని తహశీల్దార్ ముందు హాజరుపరచిన ట్లు కేశంపేట సిఐ నరహరి తెలిపారు.

# విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

● తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి




యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): మండలం కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు మెరుగైన ఫలి తాలు సాధించాలని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు.గురువారం కేజీబీవీ గురుకుల పాఠశాలలో ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ పాటిస్తూ కృషి,పట్టుదలతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అవకాశాలను,సమ యాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు.అన్ని సబ్జెక్టులలోని అభ్యాస దీపికలో ఉన్న ప్రశ్నలను చదివి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమములో యాలల్ ఎస్ఐ గిరి పోలీస్ సిబ్బంది,కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు మంగమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం





కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): కీసరగుట్ట రెడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు రామలింగేశ్వర స్వామి శ్రీ కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివరాత్రి ప్రారంభం రోజు నుంచి నేటి వరకు నాలుగు రోజుల పాటు నిరంతరంగా భక్తులకు అన్న ప్రసాదం నిర్వహిస్తున్నారు. రెడ్డి బంధువులు భక్తిభావంతో ఈ మహాదానంలో పాల్గొని పుణ్యం సంపాదించుకున్నారు. "శివరాత్రి సమయంలో ఇలాంటి నిరంతర అన్నదానం పొందడం మా అదృష్టమని భక్తులందరికీ ఆత్మసంతృప్తిని అందించిన రెడ్డి అసోసియేషన్‌కు, భవన నిర్మాణదాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలుని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ భవిష్యత్తులో మరింత వైభవంగా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. అన్నదానం విజయవంతంగా సాగడంలో ప్రభుత్వం అందించిన సహకారాని ప్రత్యేకంగా కొనియాడారు.

## ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్‌కు ఫోటో ఫ్రేమ్ గిఫ్టు అందజేసిన హోంగార్డు చాంద్‌పాషా...



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 27):వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఆర్ హెడ్ క్వాటర్‌లో హెడ్ క్వాటర్ అడ్మిన్ అదేవిధంగా హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా ఫోటో ఫ్రేమ్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హోంగార్డులు విశ్వనాథం, ప్రభాకర్, చారి, తదితరులు పాల్గొన్నారు.

## లింగమూర్తి స్వామిని దర్శించుకున్న జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 27): మండలం పరిధిలోని గోవిందరావుపేట్ గ్రామంలో గురువారం లింగమూర్తిస్వామిని ప్రత్యేకంగా దర్శించుకున్న వికారాబాద్ జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ, ఏఎంసి డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస్, యాలాల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు జెక్కేపల్లి అమృతప్ప, గ్రామకమిటి అధ్యక్షులు రాపోల్ నాగయ్య, కార్యదర్శి హైమద్, ఖాసీం, వీరన్న, అయ్యప్ప, హన్మంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూకైలాస్‌లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం...

- నేటితో ముగియనున్న ఉత్సవాలు





తాండూరు రూరల్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27):తాండూర్ మండల పరిధిలోని అంతారంతండాలో వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మూడవ రోజు గురువారం శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల పల్లకి సేవ కార్యక్రమం చేపట్టారు. పల్లకి ముందు భక్తులు పలు నృత్యా ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత ఆలిండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శంకర్ పవార్ నాయక్ దంపతులు శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. భూకైలాస్ లో గురువారం కూడా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేకంగా నీటి మార్గం ద్వారా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూకైలాస్ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్ వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటితో భూ కైలాస్‌లో ఉత్సవాలు ముగుస్తాయి.

## శ్రీ విశ్వనాథ శతకం ఆవిష్కరణ..

ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్ :హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ విశ్వనాథ శతకం అనే పుస్తకాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గురువారం రాజ్ భవన్ నుండి డాక్టర్ హరిణి రచించిన శ్రీ విశ్వనాథ శతకం అనే పుస్తకాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఆస్ట్రేలియాలోని తటవర్తి గురుకులం ఆధ్వర్యంలో గ్రాండ్ వర్చువల్ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. శ్రీ విశ్వనాథ శతకం, డాక్టర్ హరిణి దుద్యాలచే ఒక విశేషమైన సాహిత్య రచన, ఇది "శ్రీ కాశీ విశ్వనాథునికి కవితా నివాళి" ఆటవెలది ఛందస్సులో వ్రాసిన 114 పద్యాలను కలిగి ఉంది. ఈ అత్యద్భుతమైన సాహిత్య సృజన భగవంతుని పట్ల భక్తి మరియు భక్తి యొక్క దైవిక సారాన్ని సంగ్రహిస్తుంది శాస్త్రీయ కవిత్వ గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ దత్తాత్రేయ ప్రసంగిస్తూ సాంప్రదాయ సాహిత్య రూపాలను పరిరక్షించడంలో ప్రోత్సహించడంలో డాక్టర్ హరిణి దుద్యాల అంకితభావాన్ని కొనియాడారు. భారతదేశ సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని సుసంపన్నం చేయడంలో ఇటువంటి రచనల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. వర్చువల్ లాంచ్‌లో సాహిత్య ప్రేమికులు, విద్యాంసులు మరియు సాహితీ ప్రియులు విస్తృత స్థాయిలో పాల్గొన్నారు. చర్చలు పారాయణాలు శ్రీ విశ్వనాథ శతకం యొక్క లోతు మరియు సాహిత్య సౌందర్యాన్ని ఎత్తిచూపాయి . తటవర్తి గురుకులం, ఆస్ట్రేలియా, హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపింది. భారతదేశ అనాదిగా సంప్రదాయాలను సమర్థించే రచనలకు మద్దతు ఇవ్వడం ద్వారా సాహిత్య నైపుణ్యాన్ని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాన్య స్పోర్ట్స్ కల్చరల్ అకాడమీ (ఏ డివిజన్ ఆఫ్ వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని కేబిఆర్ పార్క్ లో గల వినాయకుని వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ రామగోపాల్ రెడ్డి మరియు ప్రమోద్ సాన , డాక్టర్ బీరంగుల ఉదయ్ కిరణ్ జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ మంత్రి ఎం వి మైసూరా రెడ్డి , పారిశ్రామికవేత్తలు రాజేంద్ర అగర్వాల్, సురేందర్ అగర్వాల్, స్కేటింగ్ దినేష్ పంచల్, ఫుట్బాల్ కోచ్ మల్లికార్జున్ గౌడ్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ కుమార్ లు పాల్గొన్నారు. వీరితో పాటు ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1992 లో స్థాపితమై మానసిక శారీరక వికలాంగులైన బాలల వికాసానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. వేసవి శిబిరాల ద్వార హైదరాబాదులోనే కాకుండా ఇతర జిల్లాలో ట్రైనింగ్ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నాట్లు చెప్పారు. స్కేటింగ్, డ్రాయింగ్, పెయింటింగ్, సంగీతం ,నాట్యం తదితర అంశాల్లో వారున్నచోటికే నిపుణులు వెళ్లి శిక్షణ ఇప్పించేందుకు మాన్య కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ సన్నాహాలు చేస్తుందన్నారు. వితరణశీలి టి. రామచంద్రారెడ్డి అగస్టా యూఎస్ఏ లో 50 సంవత్సరాల నుండి నివసిస్తున్నప్పటికీ , మర్చిపోకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు బూరి సహాయం అందజేస్తున్నారు. తన సొంత మహబూబ్నగర్ జిల్లాలో స్వామి వివేకనంద విగ్రహాలు మరియు దేవాలయాలు రెడ్ క్రాస్ సొసైటీ కి మరియు శంకర్ నేత్రాలయాలకు ఎన్నో నిధులు సమకూరుస్తున్నారు కాకుండా వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్న కార్యక్రమాలకు తన సహాయాన్ని అందిస్తానని చెప్పారు. నిజామాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం ఆత్మ చరణ్ రెడ్డి కూడా వికాస పార్టీ చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మాన్య కల్చరల్ %డ% స్పోర్ట్స్ అకాడమీ చేపట్టే కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ఆసక్తి కలవారిని కోరుతున్నాము అని తెలిపినారు. సంప్రదించవలసిన నంబర్ 9848883888.

## చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకోవాలి

### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 94వ వర్ధంతి

హైదరాబాద్, మేజర్ న్యూస్: చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకో వాలని,చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతిని అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో,గురువారం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో అజాద్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ, దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ ముష్కరుల బానిస సంకెళ్ల నుండి మాతృదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అతి చిన్న వయసులోనే దేశభక్తిని పెంపొందించుకొని విప్లవ వీర యోధుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదం అందించిన గొప్ప విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో విప్లవ యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి దేశానికి స్వతంత్రం సాధిస్తే నేటి పాలకులు దేశాన్ని అంగడి సరుకుగా చేసి దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి దేశ సంపదను ప్రైవేట్ పరం చేస్తూ నిరుద్యోగుల సంఖ్యను పెంచుకుంటూ పోతున్నారన్నారు. దేశ భవిష్యత్తును మార్చే యువతను పబ్బులు,క్లబ్బులు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు చేసి మద్యం ,మాదక ద్రవ్యాలకు బానిసలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకే దేశంలో జరుగుతున్న విధ్వంసకర పాలనకు వ్యతిరేకంగా చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని దేశభక్తిని నేటి యువత పునికి పుచ్చుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు కళ్యాణ్, నేతలు అనిల్ కుమార్,వంశీ, బాలు,విజయ్, అరుణ్, లక్ష్మణ్, శరత్, ఏఐటీయూసీ నేత చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహా జాగరణ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మహా శివరాత్రి సందర్భంగా మహా జాగరణ కార్యక్రమం జరిగింది. వీర్ భారతి సేన వ్యవస్థాపకులు ఉడుత నవీన్ ఆధ్వర్యం లో భక్తి కార్య క్రమాలు సాగాయి. ఈ కార్య క్రమానికి బీజేపీ తెలంగాణ సంస్థ గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తి పాటల తో ప్రాంగణమంతా హోరెత్తించారు. వేదిక పై ఏర్పాటు చేసిన మహా శివుడికి గీతా మూర్తి ప్రత్యేక పూజలు చేసారు.

# రాష్ట్రపతి భవన్‌లో వైజ్ఞానిక ప్రదర్శన వీక్షణకు తరలిన విద్యార్థులు







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు బొల్లారం రాష్ట్రపతి భవన్ లో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించేం దుకు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తరలి వెళ్లా రు. పాఠశాలల విద్యార్థులు రాష్ట్రపతి భవన్ కు వెళ్లేందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా బస్సులను ఏర్పా టు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు

గురువారం బీఆర్ఎస్ నాయకులు ఈ బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. జెడ్ పీ హెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ మల్కాజిగిరి, జెడ్ పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ మల్కాజిగిరి, జెడ్ పిహెచ్ఎస్ మౌలాలి, జెడ్ పీహెచ్ఎస్ నేరేడ్ మెట్, గవర్నమెంట్ హై స్కూల్ రైల్వే క్వార్టర్స్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రపతి భవన్ కు తరలి వెళ్లా రు. తమకు అక్కడికి వెళ్లేందుకు బస్సు సౌక ర్యం కల్పించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి పాఠశాల టీచర్లు, విద్యార్థు లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాముయాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్ధం పరు శురాం రెడ్డి, జేఏసి వెంకన్న,రాముయాదవ్, మురుగేశ్, అమీనుద్దీన్, చిన్నాయాదవ్, ఉపేందర్, బైరు అనిల్, సాయి గౌడ్, నర్సింగ్, వాసు, బాలకృష్ణ , వినీత్, సంతోష్ గుప్త, గౌలీకర్ దినేష్, నవాబ్, శివగౌడ్, సుమన్ గౌడ్, అరుణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అల్మాస్ గూడ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 27): ఈనెల 28వ తేదీ శుక్రవారం నాడు తిరుమల నగర్ ఫీడర్ 11 కెవిఆర్ జీకే ఫీడర్ 33 /11 అల్మాస్ గూడ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి 10 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నూతన ఫీడర్ యంత్రాల బిగింపు నేపథ్యంలో ఈ అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు సహకరించాలని ఏఈఓపి లెనిన్ నగర్ ఎం. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ మారుతి నగర్, సప్తగిరి కాలనీ, స్నేహ హిల్స్, వసంత విహార్, నైన్ హిల్స్ కాలనీ, వసంత నగర్ ఫేస్ 1,2,3 హనుమాన్ నగర్ ఆర్వీఆర్ కాలనీ మారుతి నగర్ వైయస్సార్ నగర్ జయశంకర్ కాలనీ శ్రీ శ్రీ హోమ్స్ శ్రీ హిల్స్ కాలనీ వినాయక హిల్స్ కాలనీ శ్వేతా నివాస్ ఎన్ వై ఆర్ కాలనీ టెలికాం కాలనీ ఆర్ఎన్ఆర్ కాలనీ బృందావన్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అందుకు వినియోగదారులు సహకరించాలని రవికుమార్ కోరారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 27)చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ అభివృద్ధికి మఠం శివానందం (శివాలయం స్థల దాత వికారాబాద్) రూ.25వేలు విరాళం అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్ మాట్లాడుతూ.... ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రాఘవరెడ్డి, అంతిరెడ్డి, చంద్రయ్యగౌడ్, రవీందర్, సుధాకర్‌గౌడ్, నారాయణ, కిష్టయ్య, చంద్రయ్య, యాదయ్యగౌడ్, చిన్న సత్తయ్య తదితరులు ఉన్నారు.

# గీతంలో జాతీయ టెక్ ఫెస్ట్ హవానా ప్రారంభం

## సాంకేతిక ప్రతిభను ప్రదర్శిస్తున్న ఔత్సాహికులు, ఉత్తేజకరమైన సవాళ్లతో పోటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ హవానా-2025 గురువారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక నైపుణ్యం అనుభూతులతో స్ఫూర్తిని రగిల్చే ఈకార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహిస్తోంది. అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించడానికి, సృజనాత్మకత ను పెంపొందించడానికి, అవకాశాల సరిహద్దులను పునర్నిర్వచించడానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తోడ్పడుతోంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ సీఐ)డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.యువ ఇంజనీర్లకు ఆవిష్కరణ, నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ రావు తన ప్రసంగం లో నొక్కి చెప్పారు. భవిష్యత్తు అనేది ఆవిష్కరణ లను స్వీకరించే, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతికతను అన్వయించే వారిదే. హవానా వంటి కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను పదును పెట్టడమే కాకుండా విద్యారంగం,పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి .విద్యార్థులు హ్యాకథాన్లు,పేపర్ ప్రెజెంటేషన్లు, వర్క్ షాపుల వంటి పోటీల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. షోలాపూర్ లోని ఎన్ కే ఆర్చిడ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బీ.దఫేదార్ ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో పరిశ్రమ సమస్యలతో నిమగ్నమవ్వాలని ప్రోత్సహించారు. విజయానికి నాలుగు మంత్రులంటూ- ఆన్ లైన్ వనరులను ఒడుపుగా వినియోగించుకోవడం, నైపుణ్య అభివృద్ధిని మెరుగు పరచుకోవడం, పరిశ్రమ పరస్పర చర్యను పెంపొందించడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడమని చెప్పారు.విద్యార్థులు, సాంకేతిక ఔత్సాహికులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఉత్తేజకరమైన సవాళ్లతో పోటీ పడటానికి, విభిన్న సాంకేతిక డొమైన్లలో అంతర్దృష్టితో కూడిన జ్ఞాన-భాగస్వామ్య సెషన్లలో పాల్గొనడానికి హవానా ఒక అసాధారణ వేదికగా పనిచేస్తోంది. తదుపరి తరం ఆవిష్కర్తలను ప్రేరేపించడానికి, శక్తివంతం చేయడానికి రూపొందించబడిన పోటీలు, ఆచరణాత్మక వర్క్ షాపులు, ప్రదర్శనలు, నెట్ వర్కింగ్ అవకాశాలకు ఈ ఉత్సవం ఓ వేదికగా తోడ్పడుతోంది.హవానాలో భాగంగా, డ్రోన్ రేసింగ్, రోబో రేస్, లైన్ ఫాలోవర్స్,కోడెథాన్,ప్రోటో ఎక్స్ పో,గ్రిప్పర్ బాట్ ఛాలెంజ్, రోబో రెజ్లింగ్, 24 గంటల హ్యాకథాన్, రెప్లికా ఛాలెంజ్, పేపర్-పోస్టర్ ప్రెజెంటేషన్, రోబో సాకర్ వంటి పలు ఆకట్టుకునే పోటీలు జరిగాయి.వీటిని మించి,నైపుణ్య అభివృద్ధిలో హవానా కీలక పాత్ర పోషించింది. కృత్రిమ మేధస్సు, బ్లాక్ చెయిన్, రోబోటిక్స్ వంటి పరివర్తన సాంకేతికతలపై లోతైన అవగాహనను కల్పించింది. ప్రముఖ పరిశ్రమల నిపుణులు, పలు కంపెనీల





ప్రతినిధులతో ముఖాముఖి చర్చించే వీలు,కొత్త పరిచయాలు ఏర్పరడానికి దోహదపడింది. అంతేగాక, కెరీర్ అవకాశాలను కూడా అందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అధ్యక్షత వహించగా, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి స్వాగతోపన్యాసం చేశారు. దేశ నలుమూలల నుంచి 40 కళాశాలలకు చెందిన 150 బృందాలు ఈ పోటీలలో పాల్గొంటున్నట్టు చెప్పారు. జీ-ఎలక్ట్రా అధ్యక్షుడు ఎం. సాయికృష్ణ స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించగా, ఉపాధ్యక్షుడు జి. శౌరీ జేమ్స్ వందన సమర్పణ చేశారు. అధ్యాపకుడు ఎం. నరేష్ కుమార్ కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేశారు. శు క్రవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది.

# బీజేఎంసీ పీ అండ్ టీ కాలనీలో నీటి సమస్యల పరిష్కారానికి పెండింగ్ పనులను పూర్తి చేయాలి

### - కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నదీమ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో నెలకొన్న నీటి సమస్యలకు పరిష్కారం చూపాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదయ్యను కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నదీమ్‌కోరారు. ఈ మేరకు నదీమ్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి నదీమ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం నదీమ్ మాట్లాడుతూ.. స్థానికంగా నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. పెండింగ్‌లో ఉన్న జలమండలి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు యాదయ్య సానుకూలత వ్యక్తం చేశారన్నారు. ఈ మేరకు కాలనీ అసోసియేషన్ సభ్యులు యాదయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 27): బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఘనస్వాగతం లభించింది. ఈసందర్భంగా గురువారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, బిఆర్ ఎస్ నాయకులతో కలిసి శ్రీశైలం ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద జరుగుతున్న సహాయక కార్యక్రమాలను పరిశీలించేందుకు వెళ్తున్న హరీష్‌రావును కడ్తాల్‌లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సిం హ్మారెడ్డి దేవాది దేవుడు కృష్ణభగవానుడు అనే పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరనగర్‌లో కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో గురువారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు, రాఘవేంద్ర స్వామి దేవాలయం దగ్గర పాడై పోయిన పవర్ బోర్ ను మరమ్మత్తు చేయిం చాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, జలమండలి అధికారులతో బోర్ మరమ్మతు చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీ జి ఏం రమేష్, మేనేజర్ నవీన్, నాయకులు బాబు,కిషోర్, బ్రమ్మయ్య స్థానికులు మధుసుధన్, జగన్నా ద్, కులకర్ణి,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.